# చైతన్య గళం

తెలుగు దిన పత్రిక



Pallavi Bhonagiri
Insurance Advisor
95330 82971
70137 85232
pallavibhongiri@gmail.com
Karmanghat, Hyderabad
Multi-Line Agent
Motor - Life - Health
We Find Your Best Rate



సంచిక :155 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి , నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగరం మంగళవారం 9 -7 -2024 వెల : రూ. 5.00




## సినిమాల్లో దివ్యాంగులను కించపరచొద్దు

- వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- నిర్మాతలకు సుప్రీం కఠిన ఆదేశాలు జారీ

జులై 8 (చైతన్య గళం): న్యూఢిల్లీ,
చలనచిత్రాలు, దృశ్యమాధ్యమాల్లో దివ్యాంగుల చిత్రీకరణపై నిర్మాతలకు సుప్రీంకోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. వైకల్యంపై కించపరిచే వ్యాఖ్యలు లేదా వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కోర్టు పేర్కొంది. -మిగతా 2 లో




## పీర్జాదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

- అన్ని అనుమతులు తీసుకున్నాక కూల్చివేస్తారా
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దురాగతమే ఇది
- మండిపడ్డ బిఆర్ఎస వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

జులై 8 (చైతన్య గళం): హైదరాబాద్,

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు.అని కేటీఆర్ తేల్చిచెప్పారు. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి,

-మిగతా 2 లో



## షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు

-స్పష్టం చేసిన తెలంగాణ విద్యాశాఖ

హైదరాబాద్,
తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసి మరిన్ని పోస్టులను జత చేసిన మెగా డీఎస్సీ నిర్వహించాలన్న డిమాండ్‌తో అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు.

-మిగతా 2 లో

# యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ



- అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు
- ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు
- విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులలకు సూచన
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్

జులై 8 (చైతన్య గళం): -హైదరాబాద్,
రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,

-మిగతా 2 లో

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పెళ్లి..

- కొడుకు వివాహానికి ముకేశ్ అంబానీ భారీగా ఖర్చు



జులై 8 (చైతన్య గళం): న్యూఢిల్లీ,
సాధారణ మధ్యతరగతి కుటుంబాలే పెళ్లిళ్ల విషయంలో ఆర్భాటాలకు పోతుంటారు. అలాంటిది కుబేరుడి ఇంట పెళ్లి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందులోనూ ఈ తరంలో చివరి పెళ్లి.

-మిగతా 2 లో




## డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

- రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?
- ఫలించని దిద్దుబాటు చర్యలు

జులై 8 (చైతన్య గళం): -ముంబయి, అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ

-మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రలకు భారీ వర్షం


-తెలంగాణజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్
వర్షాకాలం వచ్చి నెల దాటినా తెలుగు రాష్ట్రాలు ఇప్పటి వరకు సరైన వర్షాలు లేవు. పైగా ఉక్కపోత కొనసాగుతోంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా... భూగర్భజలాలు కూడా పైకి రాలేదు. దీంతో... ఇంకా వేసవికాలం కొనసాగుతూనే ఉందా..? అని అనిపిస్తోంది. హైదరాబాద్‌లో

-మిగతా 2 లో

# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

- ఆయన పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు అధికారం
- పార్టీకోసం కష్టపడ్డవారికి పదవులు ఇస్తాన్నామన్న సిఎం
- ఆగస్ట్ 15 కల్లా రుణమాఫీ చేసి తీరుతామన్న భట్టి
- వైఎప్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళి



జులై 8 (చైతన్య గళం):-హైదరాబాద్,

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని సెం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు నివాళి అర్పించారు. వైఎస్ విగ్రహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళు లర్పించారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, కేవీపీ రామచంద్రారవు, ఎమ్మెల్యేలు,

-మిగతా 2 లో

## నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

- పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి
- ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి
- దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు
- నీట్ లీక్‌పై ధర్మాసనం విచారణ..వాయిదా

జులై 8 (చైతన్య గళం):న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని

-మిగతా 2 లో



# సినిమాల్లో దివ్యాంగులను కించపరచొద్దు

(మొదటి తరువాయి)

దివ్యాంగులను సినిమాలు, ఆర్థిక చిత్రాల ద్వారా చిన్నచూపు చూడరాదని, వారి విజయాలను ప్రదర్శించాలని కోర్టు తన తీర్పులో పేర్కొంది. ఇన్‌సెన్సిటివ్ లాంగ్వేజ్ హ్యాండిక్యాప్డ్ (పిడబ్ల్యుడి)కి భిన్నంగా దృశ్య మాధ్యమంలో దివ్యాంగులను చిత్రీకరించేందుకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తున్నామని సీజేఐ తెలిపారు. సినిమాల్లో.. వారిని కించపరిచే భాష.. దివ్యాంగుల పట్ల సమాజం యొక్క లక్ష్య వైఖరిని వక్రీకరిస్తుందని పేర్కొన్నారు.ఆంఖ్ మిచౌలీ చిత్రంలో ప్రత్యేక దివ్యాంగులను అవమానకరంగా చిత్రీకరించారంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. వికలాంగ హక్కుల కార్యకర్త నిపున్ మల్హోత్రా దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సంజయ్ ఘోష్, న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్, పుల్కిత్ అగర్వాల్ హాజరయ్యారు. విచారణ సందర్భంగా.. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (%జదీఖీజ%) తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరు కాగా.. చిత్ర నిర్మాత సోనీ పిక్చర్స్ ఇండియా తరపున సీనియర్ న్యాయవాది పరాగ్ పి త్రిపాఠి తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా దివ్యాంగులను కించపరిచే వ్యాఖ్యలు చేయకుండా చిత్ర నిర్మాతలు మరియు దృశ్య మాధ్యమాలకు సుప్రీంకోర్టు అనేక కఠినమైన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది."వికలాంగ సంస్థాగత వివక్షకు దారితీసే పదాలు ప్రతికూల స్వీయ-ప్రతిబింబానికి దారితీస్తాయి. డైరెక్టర్లు దివ్యాంగులను కించపరిచేలా, వివక్షకు గురిచేసేలా సినిమాల్లో పాత్రలు ఉండొద్దు. వారి బలహీనతల గురించి వైద్యుల సమాచారాన్ని పరిశోధించాలి. దివ్యాంగులపై చిత్రీకరించిన ప్రతి అంశం అపోహలకు దూరంగా ఉండాలి. వైకల్యాలున్న వ్యక్తులు సూపర్ పవర్‌లను మెరుగుపరుచుకున్నారని చెప్తుంటారు.. ఇది అందరి విషయంలో జరగగ పోవచ్చు. మామూలు వ్యక్తుల నిర్ణయంలో సమాన భాగస్వామ్యం ఉండాలి. హక్కులపై కన్వెన్షన్ %్రాఔణ%ల హక్కులను పరిరక్షించే చర్యలను కలిగి ఉంటుంది. వారి హక్కులను సమర్థించే సమూహాలతో సంప్రదించిన తర్వాత మాత్రమే వారిని చిత్రీకరించడానికి అనుమతిస్తుంది. అప్పుడు మేము శిక్షణ మరియు సెన్సిటైజేషన్ కార్యక్రమాలను ప్రస్తావించాము." అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.

# యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. ఎర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ÷ఔనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్‌స్టలెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్‌ఆర్ స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వైఎస్‌ఆర్ పాదయాత్రతో గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇటీవల రాహుల్ గాంధీ పాదయాత్రతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. రాహుల్‌ను ప్రధాని చేయాలని వైఎస్‌ఆర్ సంకల్పించారు. రాహుల్‌ను ప్రధానిని చేస్తేనే పేదలకు సంక్షేమం అందుతుంది. వైఎస్‌ఆర్ స్ఫూర్తితోనే రాహుల్‌ను ప్రధానిని చేసే విధంగా మనం ముందుకెళ్లాలని అన్నారు. వైఎస్‌ఆర్ ఆశయం అంటే సంక్షేమం, అభివృద్ధి. మూసీ ప్రక్షాళన చేయాలనే ఆలోచన వైఎస్‌ఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్లేవారు వైఎస్ వారసులు కాదు. పీసీసీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నా అని రేవంత్ తెలిపారు.దేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని వైఎస్ అనేవారని, కాలం కాటువేసిందో, దురదృష్టం వెంటాడిందో గానీ రాహుల్ ప్రధాని కాకముందే వైఎస్ చనిపోయారని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ పాదయాత్రకు స్ఫూర్తి వైఎస్ చేసిన పాదయాత్ర అని, రాహుల్ పాదయాత్ర కూడా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమని అన్నారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలోనే అన్నారని, రాహుల్ ప్రధాని కావడం నేటి చారిత్రక అవసరమన్నారు. కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, ఆయనను ప్రధాని చేయడానికి కృషి చేసేవారే వైఎస్ వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్ళేవారు వైఎస్ వారసులు కాదన్నారు. రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామన్నారు.

## నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

(మొదటి తరువాయి)

కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్షం

(మొదటి తరువాయి)

ఇంకా వాటర్ ట్యాంకర్లు తిరుగుతూనే ఉన్నాయి. సరైన వర్షాలు పడి ఉంటే... ఇప్పటికే భూగర్భజలాలు మెండుగా ఉండేవి. కానీ... ఈఏడు ఆ పరిస్థితిలేదు. దీంతో... వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో చల్లటి వాన కబురు చెప్తోంది భారత వాతావరణ శాఖ. తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు దంచికొడతాయని అంచనా వేస్తోంది. అంతేకాదు... తెలంగాణలో అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. ఈ వర్షాలతో అయినా ఉక్కపోత పోయి... వర్షాకాలం వచ్చిందే ఫీలింగ్ వస్తుందేమో చూడాలి. శ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా ఉపరిత ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. అలాగే... రాయలసీమతోపాటు మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని కూడా తెలిపారు. విశాఖ, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం కరవొచ్చని అంచనా వేస్తున్నారు. వర్షం పడే సమయంలో... గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు.

## పీర్జాదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్‌వోసీ జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలా మంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. కానీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను ఈ రోజు కూలగొట్టించాడు అని కేటీఆర్ మండిపడ్డారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణ పురం కాలనీ ఎ÷-లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ఎ÷-లాట్ ఓనర్స్‌కు మేలు చేయడం జరిగింది. కానీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ఎ÷-లాట్ ఓనర్స్ ఇండ్లను కూల్చివేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో మా బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఎ÷-లాట్ ఓనర్లను న్యాయం చేయడం జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను మీరు వేధిస్తున్నారు. మేము ఇలా వేధించాలి అనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం. మా నాయకులను, మా మేయర్‌ను, మా కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు

(మొదటి తరువాయి)

ఈ రోజు కూడా పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ముందు అభ్యర్థులు ఆందోళన చేశారు. ఈ ఆందోళనను పట్టించుకోకుండా ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం ఈ నెల 11 నుండి వెబ్ సైట్‌లో హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్స్ ఉండనున్నాయి. ఈ నెల 18 నుంచి వచ్చే నెల 5 వరకు డీఎస్సీ జరగనున్నాయి

## డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

(మొదటి తరువాయి)

లేని విధంగా డాలర్ విలువ రూ.83.47కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్న ప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పెళ్లి..

(మొదటి తరువాయి)

అందుకే బోలెడంత సందడి. ఇది చాలదన్నట్టు ఘనంగా నిశ్చితార్థం, అంగరంగ వైభవంగా ప్రీ వెడ్డింగ్ సంబురాలు.. ఇపుడు కనీవినీ ఎరుగని రీతిలో వెడ్డింగ్ వేడుకలు. ఈ వేడుకలు ప్రపంచమే నివ్వెరపోయేలా జరుగుతున్నాయి. ఖర్చు కూడా కళ్లుచెదిరే రేంజ్‌లోనే ఉంది. ప్రపంచమంతా చెప్పుకునే ముచ్చటగా జరగాలి పెళ్లంటే మరి అన్నట్టుగా భారత సంపన్నుడు ముకేశ్ అంబానీ ఇంట్లో వివాహ వేడుకలు జరుగుతున్నాయి. జులై 12న శుభ్ వివాహ్‌తో అనంత్ అంబానీ, రాధిక మూడుముళ్ల బంధంతో ఒక్కటి కానున్నారు. భారతీయ సంప్రదాయ దుస్తులను ధరించి పెళ్లిపీటలపై అనంత్- రాధిక కూర్చోనున్నారు. జులై 13న శుభ్ ఆశీర్వాద్ వేడుక జరగనుంది. జులై 14న వివాహ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు హాజరయ్యే అతిథులందరూ ఇండియన్ చిక్ దుస్తులను ధరించనున్నారు. ఈ వివాహ వేడుకకు సినీ తారలు, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. అనంత్-రాధిక సంగీత్ కార్యక్రమంలో వారి ప్రేమ కథను వర్ణించే నృత్య ప్రదర్శనను చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే సంగీత్ కార్యక్రమంలో అనంత్-రాధిక స్నేహితుల నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది.అనంత్ అంబానీ-రాధిక మర్చంట్‌ల వివాహ వేడుక ముచ్చట్లు చూస్తున్నా, ఎంత వింటున్నా.. తనివి తీరడం లేదు. అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ పెళ్లికే కాదు.. ఆహ్వాన పత్రిక కూడా హైలేటే. వీళ్ల పెళ్లికి అంబానీ కుటుంబం ఓ స్పెషల్ వెడ్డింగ్ కార్డును తయారుచేయించారు. అందులో వెండితో చేసిన చిన్న గుడి, అందులో బంగారు విగ్రహం కనిపిస్తున్నాయి.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వైయస్సార్

**-వైయస్సార్ చిత్రపటం వద్ద 75వ జయంతి నివాళి**
**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**



వనపర్తి జులై 8 (చైతన్య గళం): తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి చీర్ల చందర్, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల జీవితాలను, ఆరోగ్యాలను కాపాడిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. . జల యజ్ఞం పేరిట ఉమ్మడి పాలమూరు జిల్లాలో భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులకు మహర్దశ కల్పించారని అన్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనేక అభివృద్ధి సంస్కరణలు, రాజకీయ సంస్కరణలు తీసుకువచ్చారని, పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకొని తను భౌతికంగా మరణించినా ఇంకా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు..

## మణికొండలో వనమహోత్సవం. మొక్కలు నాటిన ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్



మణికొండ జులై 8 (చైతన్య గళం): మణికొండ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపాలిటీలోని 12వ వార్డులో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, స్థానిక కౌన్సిలర్ శ్వేతా కిరణ్ కుమార్ తో కలసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..భవిష్యత్ తరాల జీవన మనుగడ ఆనందంగా, ఆరోగ్యంగా సాగడానికి మనం ఇప్పటి నుంచే మొక్కలను నాటి వాటిని వృక్షాలుగా చేయడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం, పెంచడమనేది కేవలం ప్రభుత్వానిదే బాధ్యత కాదని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంలా భావించి మొక్కలను నాటాలని తెలిపారు . ఈకార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, డీఈ దివ్య జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ం

## మరచిపోలేని మహానేత వైఎస్ఆర్ మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి



తలకొండపల్లి జూలై 8 (చైతన్య గళం): తలకొండపల్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తలకొండపల్లి మండలానికి చెందిన NSUI నాయకులు... మండల అధ్యక్షులు బాణావత్ రమేష్ నాయకు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారిని అభినందించారు . ఈసందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమంలో తనకు తానే సాటి అంటూ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించిన మరిచిపోలేని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.

## ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ భాస్కర్ అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై 8 (చైతన్య గళం): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగటి భాస్కర్ అంత్యక్రియలకు హాజరై నాగటి భాస్కర్ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా BRS పార్టీ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి . రంగారెడ్డి జిల్లా గ్రంథాలయల చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జులై 8 (చైతన్య గళం): ఈరోజు ఖిల్లా ఘనపురం మండలం కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఈఈ గారితో చర్చిస్తు మిగిలిపోయిన పనులని కావలసిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంకిత భావం సేవలకు చిరస్థాయి గుర్తింపు

**- కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా.**



ఆమనగల్లు జులై 8 (చైతన్య గళం): ఆమనగల్లు విధి నిర్వహణలో ప్రదర్శించే అంకితభావం. సమాజంలో చిరస్థాయిలో కీర్తింపబడుతాయని. కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు పేషంట్ కేర్ లో ఉద్యోగం అనంతరం పేద ప్రజలకు సేవచేసే అదృష్టం,సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారు అన్నారు. ఆమనగలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లోగత కొన్ని సంవత్సరాలు పేషంట్ కేర్లో విధులు నిర్వర్తించిన సంధ్య వారి ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఏఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా ఆధ్వర్యంలో పలువురు అధికారులు సన్మాన కార్యక్రమానికి హాజరై సంధ్య గారిని శాలువాతో సత్కరించారు. అనంతరం పేషంట్ కేర్ లో చేసిన సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో హెడ్నర్స్ ఏసుమనీ,నర్సింగ్ ఆఫీసర్ హెక్సిబా ,సునీత,కలమ్మ,మునీర, గుజ్జరి శీను, నరేష్, సురేష్, పవన్, సల్మా, శారద, సలీమ, మంగ, జంగమ్మ, దస్లి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే కుటుంబ స్థితిగతులు మారుతాయి

**-ఎమ్మెల్యే కె.పి. వివేకానంద**




కుత్బుల్లాపూర్ జూలై 08 (చైతన్య గళం) ఈరోజు 129 - సూరారం డివిజన్ అంబేద్కర్ ఎస్సీ మహిళా కమ్యూనిటీ హాల్ భవనం నందు స్వయం శక్తి గాజులరామారం పట్టణ మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే అటు దేశం, ఇటు కుటుంబం పురోగతి సాధిస్తుందన్నారు. అంతేకాక మహిళలంతా ఐకమత్యంగా ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేస్తూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎర్వ శంకరయ్య, మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు భాస్కర్, మద్దెల సత్యనారాయణ, ప్రశాంత్, మహిళా సంఘం నాయకురాలు దేవ కరుణ, సంధ్య, షబానా, భ్రమరాంబ, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సోదరి జన్మదిన వేడుకలు చేసిన మండల నాయకుడు



పెద్దమందడి జులై 8 (చైతన్య గళం): పెద్దమందడి మండల తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి తన సోదరి అయినా కుప్పిరెడ్డి శ్రావణి రెడ్డి జన్మదిన సందర్భంగా తన సొంత గ్రామం అయిన ఆల్వాల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోదరి జన్మదిన సందర్భంగా గుర్తుండాలని విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, పలుకలు, లెక్కల పుస్తకాల ను తన తల్లిదండ్రులైన కుప్పిరెడ్డి రాజవర్ధన్ రెడ్డి అరుణ చేతుల మీదగా అందరికీ పంపిణీ చేశారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్లో విద్యార్థులు అందరిని తన సొంత వాలుగా చూసుకొని తీర్చిదిద్దాలని చెప్పి స్కూల్లో బ్లాక్ బోర్డు లు పరిస్థితి బాగాలేదు అని తెలుసుకొని త్వరలో ప్రతి క్లాస్ కి ఒక డిజిటల్ బోర్డు లు ఏర్పాటు చేసే కార్యక్రమం చేస్తానని వాళ్లకి మాట ఇవ్వడం జరిగింది అలాగే అధికారులతో మాట్లాడి అంగన్వాడిలో చదువుతన విద్యార్థులకు ఆడుకోవటానికి కల సదుపాయాల ను తొందర్లో నెరవేరుస్తానని తెలియజేశాడు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి జూలై 8 (చైతన్య గళం): తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ కారొబార్ గన్నోజు రవి చారి తల్లీ మన్నెమ్మ ఈరోజు ఉదయం మృతి చెందిది .విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు CL. శ్రీనివాస్ యాదవ్ మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు యాదయ్య,శ్రీను, నాయకులు శ్రీకాంత్ యాదవ్,రమేష్, అభిలాష్ గౌడ్,పరంధాములు,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో నిత్యం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ జూలై 8 (చైతన్య గళం) ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు వినతులు సమర్పించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే పెండింగ్ పనులను పూర్తిచేసుకోవడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపన చేస్తానని తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ జులై 8 (చైతన్య గళం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఏర్పాటు చేసినటువంటి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి గారితో కలిసి పాల్గొన్న . టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నా రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించండి

### -సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్




**వనపర్తి జులై 8 (చైతన్య గళం):**
మొక్కలు నాటి పర్యావరణ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్ అన్నారు. సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని ముత్తూట్ ఫిన్ కార్ప్ గోల్డ్ బ్యాంకుకు విచ్చేసిన సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్ ను ముత్తూట్ ఫిన్ కార్ప్ వనపర్తి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ముత్తూట్ ఫిన్ కార్ప్ గోల్డ్ బ్రాంచ్ మేనేజర్ నరసింహ మాట్లాడుతూ.. పర్యావరణ రక్షణను బాధ్యతగా తీసుకొని అల్లంపూర్ నుండి హైదరాబాద్ నడక యాత్ర ప్రారంభించి ఎన్నో గ్రామాలలో పర్యావరణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కృష్ణసాగర్ ని అభినందించడం మన బాధ్యత అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ మాట్లాడుతూ.. ఒక మొక్కను నాటడం వల్ల 20 బైకుల నుండి వెలబడే కాలుష్యాన్ని ఒక చెట్టు పీల్చుకోగలదని అన్నారు. చెట్లు నాటడం వల్ల సరి అయిన కాలంలో వర్షాలు కురుస్తాయని మనుషులు కూడా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడం కోసం మీ ఇంట్లో ఖాళీ స్థలాలలో మామిడి, జామ, ఉసిరి, రావి ,వేప, సీత ఫలం వివిధ రకాల పండ్ల చెట్లు నాటాలని అన్నారు. పర్యావరణ రక్షణలో భాగంగా ఆయన ప్రతి ఆదివారం ఒక గ్రామంలో ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించి మొక్కలు నాటుతున్నానని ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొనాలనీ ఆశాభావం వ్యక్తం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫిన్ కార్ప్ అసిస్టెంట్ మేనేజర్, యాదగిరి, స్టాఫ్ N.రాఘవ్ అంజలి, C. ఆంజనేయులు, కస్టమర్స్ హెూంగార్డు నరసింహ, లక్ష్మి, రవి, వెంకటేష్ తదితరులు అభినందించారు.

## ఘనంగా YSR జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం జులై 8 (చైతన్య గళం):**
మాజీమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి పురస్కరించుకుని అర్.యం.పి.మరియు పి.యం.పి డాక్టర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్ ఆదేశానుసారం YSR చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వినోబానగర్ లో అంద విద్యర్దుల ఉచిత వసతి గ్రుహంలో అర్.యం.పి వైద్యులు అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్వర్యంలో జిల్లా కార్యదర్శి నాగార్జున శ్రినువాస్ చారి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు

## అరబిందో స్కూల్ రమణ రెడ్డి కన్నుమూత



**ఆమనగల్లు 8 జూలై (చైతన్యగళం):**
ఆమనగల్లు పట్టణానికి చెందిన అరబిందో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి ఈరోజు సాయంత్రం గుండెపోటు తో మరణించారు. కాగా విద్యావేత్తగా, మృదు స్వభావి గా ఆయనకి కల్వకుర్తి నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉంది. ఆయన మరణంతో ఆమనగల్లు పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎట్టకేలకు రైళ్లు పునరుద్ధరణ




**ఆసిఫాబాద్ జిల్లా, 08జూలై (చైతన్య గళం):**
రెబ్బెన మండలంలో ని ఆసిఫాబాద్ రోడ్ కొన్ని నెలలుగా రైల్వే థర్డ్ నిర్మాణ పనుల పేరుతో ఆసిఫాబాద్ రోడ్ రైల్వేస్టేషన్లో నిలిచిన రైళ్లను ఎట్టకేలకు అధికారులు పునరుద్ధరించారు. కాజీపేట – బల్లార్షా మధ్య చేపడుతున్న థర్డ్ లైన్ నిర్మాణ పనుల్లో అధికారులు వేగం పెంచారు. కొన్ని నెలలుగా పనులు ఆసిఫాబాద్ రోడ్, బెల్లంపల్లి రైల్వేస్టేషన్ల మధ్యలో కొనసాగటంతో అధికారులు లోకల్ రైళ్లను రద్దు చేస్తూ.. కొన్ని రోజులకు పునరుద్ధరిస్తూ వచ్చారు.

# వైఎస్సార్ ముద్ర ప్రజల గుండెల్లో భద్రం

### -ఉక్కుల అశోక్

**హైదరాబాద్ జులై 8 (చైతన్య గళం):**
దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై యస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ కమ్యూనిటీ పారమెడిక్ వైద్యులు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ లో మందమల్లమ్మ చౌరస్తాలో ఉన్న డా,వైస్సార్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతు. ఆర్ ఎంపీ పి ఎంపీ ల నేస్తం, మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై యస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన చేసిన సేవలను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి అందరికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేశారని కొనియాడారు జన్మదిన సందర్భంగా వారి విగ్రహానికి కు పూలమాల వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వై. యస్ రాజశేఖర్ రెడ్డి ( RMP, PMP%)ఆర్ ఎంపీ, పి ఎంపీ లను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా సమీక్షా ఏర్పాటు చేసి హైదరాబాద్ నడిబొడ్డున అందరిని సమావేశ పరిచి ఆర్ ఎంపీ, పి ఎంపీ ల సేవలను గుర్తించి 2009లో జీవో నం.1273 ప్రకారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 1000 గంటల శిక్షణ ను ఏర్పాటు చేసి ఆర్ ఎంపీ, పి ఎంపీ లను గ్రామీణ వైద్యులు గా గుర్తించి వారికీ జీవనోపాధినీ బ్రతుకు భరోసా ను కల్పించిన మహనీయులు, ఆర్ ఎంపీ, పి ఎంపీ ల నేస్తం.వై యస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయనను స్మరించుకుంటూ నేడు ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ,డా.వై యస్ రాజశేఖర్ రెడ్డి 108,104 మరియు విద్యా, వైద్యం అందరికి అందుబాటులో ఉంచిన మహా నాయకుడు అని ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సదానందం, కోశాధికారి ఎన్. శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, నిరంజన్, ప్రధాన కార్యదర్శి పీటర్, కార్యదర్శులు నాగార్జున శ్రీనివాస్ చారి, బిక్షం, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.నాగరాజు, విద్యాసాగర్, వెంకటరెడ్డి, నవీన్ కుమార్, అబ్దుల్లా కావేరి, తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైయస్సార్ కు ఘన నివాళులు





-పార్టీలకతీతంగా తరలివచ్చిన నేతలు
-వైయస్సార్ సంక్షేమ పథకాలను కొనియాడిన నేతలు
-వేలాది మందికి అన్నదానం
-వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం
-కాంగ్రెస్ నేతలు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి జులై 8,(చైతన్య గళం):**
దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, టి పి సి సి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు శివారెడ్డి, నారాయణరెడ్డి, కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ ల సారధ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు చేసిన సేవలు గురించి కొన్ని ఆడారు సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సంజీవరావు, మేకల మైఖేల్, సునీల్ యాదవ్, మేకల మైఖేల్, తమ్మినేని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి, బొత్స మల్లేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

## లింకు రోడ్ల ద్వారా ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చు

### -ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జులై 8(చైతన్య గళం):**
జగద్గిరి గుట్ట 126 డివిజన్ పరిధి భూదేవి హిల్స్ లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పర్యటించారు. ఈ సంధర్భంగా స్థానికులు భూదేవి హిల్స్ హై టెన్షన్ లైన్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా భూదేవి హిల్స్, లెనిన్ నగర్ లలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ పనులు, విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులను చేపట్టాలని ఎమ్మెల్యే ని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ జగద్గిరి గుట్ట ప్రజలకు భూదేవి హిల్స్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా కూకట్ పల్లికి వెళ్లే రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని, కావున ఈ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వీలైనంత త్వరగా పనులను చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తేవడంతో పాటు, కాలనీలోనీ విద్యుత్ లైన్ మరమ్మత్తు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎత్తరి మారయ్య, విఠల్ ముదిరాజ్, కృష్ణ, సోమయ్య, కె.వి.రాజు, అయోధ్య, యువ నాయకులు జైహింద్, తారా సింగ్, దాసు, మల్లాచారి, త్రివేణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రం కంటే విలువైనది పుస్తకం

### - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్ జులై 8,(చైతన్య గళం):**
జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్ లో నూతంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ వజ్రం కంటే విలువైనది పుస్తకం అని, దైనందిక జీవితంలో మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, యేసురత్నం, ఇందిరా గౌడ్, విఠల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, జైహింద్ రాంబాబు, అనిల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామి దాసు, ప్రభాకర్, నరేందర్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిరిడి హిల్స్ అధ్యక్షులు సిహెచ్.దాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి ఎం.శేషు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.